


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 6 మే 2025 12 పేజీలు


## మావోయిస్టులు తుపాకులు వీడి
# జనజీవన స్రవంతిలోకి రావాలి

- పదేళ్లలో తెలంగాణకు రూ.12 లక్షల కోట్లు
- తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేసింది కుల గణన కాదు.. సర్వే మాత్రమే...
- కేంద్ర ప్రభుత్వం చేపట్టే కుల గణనతోనే బీసీలకు న్యాయం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2లో

సూర్య-గోదావరిఖని:



## సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా
# ప్రభుత్వ పాలన

- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

2లో

సూర్య ధర్మారం



## జగిత్యాలలో ఇష్టారీతిన
# ఇండ్ల నిర్మాణాలు

- సెట్ బ్యాక్ దేవుడెరుగు.. ఉన్న రోడ్డునే ధర్జాగా ఆక్రమణ
- అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వచ్చే దారి లేదు
- శివారు కాలనీల్లో గృహ నిర్మాణాల్లో యజమానులు ఆడిందే ఆట
- కళ్ళు మూసుకున్న టౌన్ ప్లానింగ్ విభాగం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణ పరిధిలో కొందరు నూతన గృహాలను నిబంధనలకు తిలోధకాలిచ్చి ఇష్టారీతిన నిర్మిస్తున్నారు. సెట్ బ్యాక్ మాట దేవుడెరుగు ఉన్న కొద్ది పాటి రోడ్డును కూడా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా రాలేని దుస్థితి నెలకొంది. ఇక పట్టణ శివారు కాలనీల్లో నూతనంగా గృహాలు నిర్మించుకునే వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా వ్యవహరిస్తూ నిబంధనలు అతిక్రమిస్తూ తమకు తోచిన విధంగా ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు. ఏ మాత్రం సెట్ బ్యాక్ (మిగతా 2లో)





## కట్టుదిట్టంగా ప్రభుత్వ కార్యక్రమాల అమలు

- మే 5 నుంచి 19 వరకు ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సులు
- నిర్ణయిత సమయంలో యువ వికాసం అర్హుల ఎంపిక
- చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం
- మే 10 వరకు ఇందిరమ్మ ఇండ్ల తుది లబ్ధిదారుల జాబితా ఎంపిక
- కలెక్టర్.కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ జారీచేసిన నిబంధనల ప్రకారం ప్రాధాన్యత కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం (మిగతా 2లో)




## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కంపించిన భూమి

- బయటకు పరుగులు తీసిన జనం

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లా కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో భూమి ఒక్కసారిగా కనిపించడంతో జనం ఇళ్ల నుండి పరుగులు తీశారు. సోమవారం సాయంత్రం 6:52 నిమిషాలకు భూమి ఒక్కసారిగా పంపించింది. ఐదు సెకండ్ల వ్యవధిలో రెండుసార్లు భూమి కంపించడంతో జనం భయంతో ఇళ్ల నుండి పరుగులు తీశారు. రిక్టర్ స్కేలుపై 3.9 తీవ్రతగా నమోదు అయ్యింది.



# సంక్షేమం , అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

## - రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**సూర్య, ధర్మారం**

సంక్షేమం , అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం మంత్రి సీతక్క ధర్మారం మండలం తెనుగువాడ ధర్మారం నుంచి ఎండపల్లి క్రాస్ రోడ్డు వరకు 3 కోట్ల 20 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు ధర్మారం రావడం సంతోషంగా ఉందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లు లాగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలన కొనసాగిస్తున్నామని అన్నారు.ప్రజల సంక్షేమం మరవడం లేదని, అదే సమయంలో అభివృద్ధి విస్మరించడం లేదని, ఇదే పంథా కొనసాగిస్తూ పాలన జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలకు అత్యధికంగా నిధులు ఇవ్వాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్ , మహిళా సంక్షేమ శాఖ నుంచి నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా కులగన చేపట్టాలని రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను మొట్టమొదటిసారి అమలు చేసింది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. మన రాష్ట్రంలో చేసిన కులగలను ఆదర్శంగా తీసుకుని కేంద్రం కుల గణన ప్రకటించడం సంతోషకరమని అన్నారు. 30 సంవత్సరాలు పెండింగ్లో ఉన్న వర్గీకరణ సమస్యను కూడా పరిష్కరించామని అన్నారు. పేదలకు లబ్ధి చేకూర్చే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మార్కెట్లో సన్న బియ్యం కిలో 50 నుంచి 60 రూపాయలు ఉందని, ప్రజా ప్రభుత్వం పేదలకు ఉన్నత వర్గాలు తినే సన్నబియ్యాన్ని పూర్తి ఉచితంగా రేషన్ ద్వారా మనిషికి 6 కిలోలు పంపిణీ చేస్తుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు సన్న వడ్లకు బోనస్,20 వేల కోట్ల రుణ మాఫీ, వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన నిరుద్యోగ యువత ను గత పాలకులు విస్మరిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 60 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. పి. ఆర్.చక్రవర్తి పి.ఆర్.ఈ.ఈ.గిరీష్ బాబు , తహసిల్దార్ వకీల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏఈ పి.ఆర్.రాజశేఖర్, అనుదీప్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు తుపాకులు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలి

-పదేళ్లలో తెలంగాణకు రూ.12 లక్షల కోట్లు

-తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేసింది కుల గణన కాదు.. సర్వే మాత్రమే...

-కేంద్ర ప్రభుత్వం చేపట్టే కుల గణన తోనే బీసీలకు న్యాయం

-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య-గోదావరిఖని:**

మావోయిస్టులు తుపాకులు పక్కనపెట్టి జన జీవన స్రవంతిలోకి రావాలని లేకుంటే అవే తుపాకులకు బలైపోతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 300 కిలోమీటర్ల రహదారుల ప్రారంభోత్సవానికి హాజరై రామగుండకు వచ్చారు. ఈ సందర్భంగా ఇక్కడి ఎన్టీపీసీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతోమంది నేతలను, అధికారులను పొట్టన పెట్టుకున్న మావోయిస్టులను సామాజిక కోణంలో చూడాలని అనడంలో అర్థం లేదని కొట్టి పారేశారు. జాతీయ జెండాను ఎగరవేయకుండా నల్ల జెండాలతో వారు నిరసన తెలిపినప్పుడే వారు దేశానికి ఏ విధంగా ఉపయోగపడతారు అనేది అర్థం చేసుకోవచ్చు అని, ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయకులను చంపిన ఉగ్రవాదులకు మావోయిస్టులకు తేడా ఏమీ ఉందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు మావోయిస్టులపై నిషేధం ఎత్తి వేయలేదని ప్రశ్నించారు. తుపాకులు వీడి వారు లొంగిపోవాల్సిందేనని సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో



కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణలోని 32 జిల్లాల్లో రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించి, తెలంగాణలోని జిల్లాలన్నింటిని అనుసంధానం చేశారని చెప్పుకొచ్చారు. 60 ఏళ్ల తెలంగాణలో జరిగిన నేషనల్ హైవేల నిర్మాణం కంటే 10 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో నేషనల్ హై వేలు రెట్టింపయ్యాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు 2,500 జాతీయ రహదారుల నిర్మాణం జరిగితే.. 2014లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక 5,100 జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.25 లక్షల కోట్లు వెచ్చించడం జరిగిందని, త్వరలో రూ.6 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగనున్నట్లు ఆయన తెలిపారు. పదేళ్ల కాలంలో ప్రధాని మోడీ తెలంగాణకు రూ.12 లక్షల కోట్లు అభివృద్ధి, సంక్షేమానికి ఇవ్వడం జరిగిందని, నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ నాయకులు మోడీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వడం లేదంటూ ఆరోపణలు చేయడం పూర్తిగా అవాస్తవమని, మరి రూ.12 లక్షల కోట్లు ఎవరికి ఇచ్చారో తెలిపేందుకు తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇందుకు సిద్ధమని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీలతో తో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను డైవర్ట్ చేసేందుకు కుల గణన సర్వే అంటూ కొత్త నాటకం మొదలుపెట్టిందని, తెలంగాణ రాష్ట్రంలో జరిగింది కేవలం కులగనన సర్వే మాత్రమేనని కుల గణన కాదు అనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్నది కుల గణన అని, తాము చేసే కుల గణనతో బీసీలకు న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకురాలు బల్మూరి వనిత అమరేందర్ రావు, రామగుండం నియోజకవర్గ బాధ్యులు కందుల సంధ్యారాణి, నాయకులు క్యాతం వెంకటరమణ, సోమరపు లావణ్య అరుణ్ కుమార్, మేరుగు హనుమంత గౌడ్, మచ్చ విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఇష్టారీతిన ఇండ్ల నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా ఇండ్లు నిర్మిస్తూ కాలనీలో అందరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడటం, అధికారుల వరకు విషయం వెళ్తే వారిని ఏదోలా మచ్చిక చేసుకోవడం పరిపాటిగా మారింది. ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడంతో పరిసర గృహాల యజమానులు చేసేది ఏమిలేక ఇబ్బందులను ఎదుర్కోవడానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు కళ్లు మూసుకున్నట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. గృహ యజమానులు కూడా శాశ్వతంగా నిర్మించుకునే ఇంటికి నిబంధనలు పాటించే కన్నా అధికారులను "ప్రసన్నం" చేసుకోవడం మేలు అని భావిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. జగిత్యాల పట్టణంలోని 45 వ వార్డు కమర్షియల్ వార్డు కాగా టవర్ ప్రాంతం ఈ వార్డు పరిధిలోకి వస్తుంది. స్వర్ణకారుల దుకాణాలు, పురాతన కూరగాయల మార్కెట్ ఈ వార్డు పరిధి లోనే ఉండగా ఈ ఏరియా నిత్యం వాహనాల రాకపోకలతో బిజీగా ఉంటుంది. అయితే ఈ వార్డులో టవర్ కు అత్యంత సమీపంలో ఓ గృహ యజమాని ఇటీవల తన పాత ఇంటిని కూల్చేసి ఆ స్థలంలో రెండంతస్థుల నూతన గృహాన్ని నిర్మించాడు. అయితే తన పాత ఇంటి హద్దును దాటి రోడ్డును ఆక్రమించి మరీ ఇంటి నిర్మాణం చేశాడు. ఈ నేపథ్యంలో ఆ సందులోకి అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా రాదని ఆ మార్గంలో నిత్యం వచ్చి పోయే ప్రజలు పెదవి విరుస్తున్నారు. సెట్ బ్యాక్ వదిలి నిర్మించుకోవాల్సిన ఆ గృహ యజమాని ఏమాత్రం సెట్ బ్యాక్ వదలకపోగా రోడ్డును ఆక్రమించి నిర్మించడం స్థానికంగా తీవ్ర విమర్శలకు తావిస్తుంది.ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పని చేసే వ్యక్తి పట్టణ శివారు కాలనీ అయిన 9 వ వార్డు వినాయకనగర్ లో ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మిస్తున్నాడు. అంతే కాకుండా స్థాయిని మించిన ఎత్తులో ఇంటి నిర్మాణం కొనసాగుతుంది. ఇలా నిర్మించడం వల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుందని చుట్టు పక్కల గృహాల యజమానులు ఆ గృహ యజమానికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా ససేమిరా అంటూ ఆ గృహ యజమాని మొండి వైఖరి అవలంబిస్తుండటంతో అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆ గృహ యజమాని అధికారులను "మేనేజ్" చేసి ఉండవచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ కాలనీ నుండి ఆ అక్రమ గృహ నిర్మాణంపై ఎన్ని ఫిర్యాదులు వెళ్లినా నిర్మాణం ఆపకపోవడం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకే తెలియాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉండగా రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న జగిత్యాల జిల్లా కేంద్రంలో నూతన గృహాల నిర్మాణాలు జోరుగా కొనసాగుతుండగా కొందరు యజమానులు నిబంధనలకు లోబడి నిర్మించుకుంటే ఎక్కువ మంది అక్రమ నిర్మాణాలు చేపడుతూ ఆయా కాలనీల్లో తోటి గృహాల యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే ఇంటి నిర్మాణాలు నిబంధనలకు లోబడి కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# చెల్పూర్ లో రబ్బి వేసవి శిక్షణ శిబిరం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రబ్బి శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పిడి చిరుత శ్రీనివాస్, జిల్లా రబ్బి అసోసియేషన్ కార్యదర్శి రంగు నిరంజన్ చారి, కోచ్ లు పాల్గొన్నారు. ఈ శిబిరం 5 మే 2025 నుండి 20 మే 2025 వరకు 15 రోజులు ఉదయం, సాయంత్రం నిర్వహించబడునని తెలిపారు. క్యాంపు నిర్వహించడం పట్ల గ్రామస్తులు, పుర ప్రముఖులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు అభినందించారు.

# కట్టుదిట్టంగా ప్రభుత్వ కార్యక్రమాల అమలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం పై సుల్తానాబాద్ మండలం మినహా అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ధరణి చట్టం, భూ భారతి చట్టం మధ్య వ్యత్యాసాలను స్పష్టంగా రైతులకు వివరించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లాలో మే ఐదు నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం క్రింద భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో జూన్ 2 వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.కోర్టు కేసుల సమస్యలు, కుటుంబ వివాదాల సమస్యలు మినహాయించి మిగిలిన అన్ని రకాల సమస్యలను భూ భారతి చట్టం వినియోగించి పరిష్కరిస్తామని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సుల్లో ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో సమగ్ర రికార్డు నిర్వహిస్తున్నామని, ఆర్ఎస్ఆర్, అసైన్మెంట్ సమస్యలు, సాధా బైనామా దరఖాస్తులు, పార్ట్ - బీ సమస్యలు, ఇతర వివిధ రకాల భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద మన జిల్లాలో ఆన్ లైన్ %ం% ఆఫ్ లైన్ మొత్తం కలిపి సుమారు 47 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం కొంత మేర సబ్సిడీ, బ్యాంకు బ్యాంకు లింకేజీ కలిపి యువ వికాసం యూనిట్ గ్రౌండ్ చేయాల్సి ఉంటుందని, ఎన్.పి.ఏ ఉన్న దరఖాస్తుదారులు, సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న దరఖాస్తుదారులను, గత ఐదు సంవత్సరాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్ల నుంచి యూనిట్లు పొందిన దరఖాస్తులను ముందుగా మినహాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పట్టణ ప్రాంతాలలో అధికంగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గా దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తి చేస్తామని, రాష్ట్రం నుంచి జిల్లాకు యువ వికాసం నిధుల కేటాయింపు జరగగానే మండలాల వారీగా కేటాయింపులు చేసి అర్హుల తుది జాబితా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తయారు చేస్తామని అన్నారు. గత వాన కాలం ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. యాసంగి పంట సీజన్ లో పెద్దపెల్లి జిల్లాలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 334 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 13 వేల 573 రైతుల నుంచి 240 కోట్ల విలువ చేసే లక్షా 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రైతులకు 154 కోట్ల ధాన్యం డబ్బులు చెల్లించామని కలెక్టర్ తెలిపారు.

# కొనుగోలు కేంద్రంలోహమాలీల కొరత తీర్చాలని ప్రజావాణిలో రైతుల ఫిర్యాదు

## - ఐకెపి ఏపిఎం తీరుపై ఆగ్రహం

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీల కొరత తీర్చాలని వడ్డేపల్లి గ్రామానికి చెందిన రైతులు సోమవారం ప్రజావాణిలో తహసిల్దార్ బిక్షపతికి ఫిర్యాదు చేశారు. కొనుగోలు కేంద్రంలో గ్రామానికి చెందిన కేవలం పదిమంది హమాలీలతో తూకం కొనసాగుతోందని దీంతో వరి ధాన్యం తూకం వేగవంతం కావడం లేదని రైతులు ప్రజావాణిలో తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. వడ్డేపల్లి కొనుగోలు కేంద్రం పెద్దది కావడంతో పదిమంది హమాలీలు సరిపోవడం లేదని అకాల వర్షం కురిస్తే వరి ధాన్యం చెరువులోకి కొట్టుకుపోయే ప్రమాదం ఉందని రైతులు ఫిర్యాదుచేశారు. హమాలీలు తక్కువగా ఉండడంతో కొనుగోలు కేంద్రంలో తూకం వేగవంతంగా సాగడం లేదని రైతులు తెలిపారు. ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ కొనుగోలు కేంద్రంలో తూకం నెమ్మదిగా జరుగుతుందని తూకం చేసేందుకు హమాలీలను తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని మండల



ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్ కు ఫోన్ చేస్తే ఆయన స్పందించడం లేదని రైతులు తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు.. ప్రజావాణిలో పక్కనే ఉన్న ఏపీఎం రామనారాయణ గౌడు కు తహసిల్దార్ బిక్షపతి సమస్యను పరిష్కరించాలని, హమాలీల కొరతను తీర్చేలా చూడాలని ఏపిఎమ్ కు సూచించారు. వడ్డేపల్లి కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు కేవలం 9 లారీల దొడ్డు రకం వరి ధాన్యం రైస్ మిల్లులకు చేరిందని, సన్న రకం వరి ధాన్యం కేవలం మూడు లారీలు తూకమై రైస్ మిల్లులకు చేరింది. ఈ కొనుగోలు కేంద్రంలో మూడు లారీల దొడ్డు రకం వరి ధాన్యాన్ని తూకం చేస్తే సన్న రకం వరి ధాన్యం ఒక లారీని మాత్రమే తూకం చేస్తూ ఉన్నారు. ప్రస్తుతం ఉన్న హమాలీలతో తూకం చేస్తే కొనుగోలు కేంద్రంలోని ధాన్యం పూర్తిగా తూకం అయ్యేందుకు నెలరోజుల సమయం పడుతుందని అకాల వర్షం కురిస్తే నష్టపోతామని రైతులు తాసిల్దార్ కు విన్నవించుకున్నారు. ఐకెపిఎపిఎమ్ మాట్లాడే విధానం బాగాలేదని, రైతులు ఫోన్ చేస్తే హమాలీలు రాకపోతే నేనేం చేయాలని సమాధానం ఇస్తున్నారని రైతులు తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో వడ్డేపల్లి మాజీ ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య, రైతులు అనిల్ రెడ్డి చింతకాయల లక్ష్మణ్, డి అంజయ్య లతోపాటు తదితరులు ఉన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో తాసిల్దార్ తో పాట ఎంపీడీవో గంగాధర్, మహమ్మద్ నగర్ మండలం ఇన్చార్జి ఎంపీడీవో అనిత, ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శివకుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమలత, హెల్త్ సూపర్వైజర్ ఎలిజబెత్ లు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 117 ఫిర్యాదులు

**సూర్య ఇందూర్**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 117 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లతో పాటు జడ్పీ సీఈవో సాయాగౌడ్, నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కూలిన నివాసపు ఇండ్లను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి లో ఆదివారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి గ్రామానికి చెందిన పలువురి ఇండ్ల కప్పులు ఎగిరిపోవ డంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య సోమవారం దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. గ్రామానికి చెందిన కొలిమి రవి, కొలిమి పోచయ్యలకు చెందిన నివాసపు ఇండ్లు దెబ్బతినడంతో పంచనామా నిర్వహించారు. సుమారు 30 వేల నష్టం జరిగినట్లు అంచనా వేశారు. జరిగిన నష్టాన్ని ఉన్నతాధికారులకు సమర్పిస్తానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఉన్నారు

# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ఉపాధి హామీ కూలీలతో రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల యొక్క సమస్యలు వారు ఎదుర్కొంటున్న అవరోధాలను తెలుసుకొనివాటినిపైఅధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని,గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయో,లేవో అని నేరుగా ఈరోజు వారి వద్దకే వెళ్లి తెలుసుకున్నారు.ఈరాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకే చేరే విధంగా కృషి చేస్తున్నారని,అందులో ముఖ్యంగా మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, 500సబ్సిడీ సిలిండర్,రైతులకు సన్న ధాన్యానికి 500 బోనస్ అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ నిరుపేదలకుఇందిరమ్మ ఇండ్లు గృహ జ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల లోపు వాడిన వారికి ఉచిత విద్యుత్, పేదలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం,ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేందర్ వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్ , వేల్పూర్ మండల బీసీ సెల్ అధ్యక్షులు రమణ , జిల్లా జనరల్ సెక్రటరీ దామోదర్ గౌడ్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ భూమా రెడ్డి బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆత్మరామ్ అక్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి , రామన్నపేట్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నాల చిన్నయ్య ,మోహన్ , నితీష్ , శోభన్ , సృజన్ , శ్రీను ,మహేష్ గా, గణేష్ , కిషన్ , హరీష్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుంది

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని దోచుకుతిని, రైతులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుందని, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి ఆరోపించారు. సోమవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు 23 కోట్ల రూపాయలు విడుదల చేయించినందుకు జిల్లా రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు అని చెప్పి వారిని కూడా మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని చెప్పారు. అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో ప్రారంభించిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, రైతుల సాగునీటి కోసం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో 23 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చాట్ల రాజేశ్వర్, సాప శివ రాములు, తిప్పాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మయ్య, గ్రామ మాజీ సర్పంచ్ నాచారం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ గిరిజా ప్రియదర్శిని కి "బార్" నివాళి

**సూర్య ఇందూర్**



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని మృతికి నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఘనంగా నివాళులర్పించింది. జస్టిస్ ప్రియదర్శిని ఆదివారం అనారోగ్యంతో హైదరాబాద్ లో మృతి చెందిన విషయం విదితమే.జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో బార్ ఉపాధ్యక్షుడు దిలీప్ అధ్యక్షత జరిగిన సంతాప సమావేశంలో జస్టిస్ ప్రియదర్శిని జీవనాన్ని వివరించారు. మహిళల సాధికారతలో ఉన్నత స్థానానికి చేరుకున్న ఆమె ఎంతో జీవితం ఉన్న మృత్యువు పాలుకావడం దురదృష్టకరమని ఆయన అన్నారు. అనంతరం బార్ ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు కామారెడ్డి బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మోహన్ రావు కులకర్ణి అకాల మృతి విషాదకరమని అన్నారు. కామారెడ్డి, నిజామాబాద్ కోర్టులలో న్యాయవాద వృత్తిలో ఉంటు అందరి మన్ననలు పొందారని తెలిపారు. సమావేశంలో బార్ కోశాధికారి నారాయణ దాసు, న్యాయవాదులుసంగమేశ్వర్ రావు, కిరణ్ కుమార్ గౌడ్,చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్ న్యాయమూర్తి, న్యాయవాది ల వృత్తి జీవనగమనాన్ని యువ న్యాయవాదులు స్ఫూర్తిగా తీసుకుని ఎదగాలని అన్నారు.అనంతరం న్యాయవాదులు ఇద్దరి మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

## ఇందూరు పసుపు బ్రాండ్'

## పేరుతో ఈజిప్ట్ కు పసుపును ఎగుమతి

**సూర్య ఇందూర్**

ఇందూరు పసుపు బ్రాండ్' పేరుతో ఈజిప్ట్ కు పసుపును ఎగుమతి చేయనున్నామని ఎంపీ అర్వింద్ ? పేర్కొన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా రైతులు స్వయంగా ఏర్పాటు చేసుకున్న పసుపు పరిశ్రమను సోమవారం ఆయన ప్రారంభించారు.జక్రాన్‌పల్లి మండలంలోని మనోహరాబాద్ ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ జిల్లాకే తలమానికంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పండించిన పసుపు పంటను మార్కెట్‌కు వెళ్లి విక్రయించేందుకు రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో రైతులే స్వయంగా పసుపు ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు.జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డితో మాట్లాడు తున్న ఎంపీ ధర్మపురి అర్వింద్‌పరిశ్రమ ఏర్పాటు వెనుక రైతుల కృషి దాగి ఉందన్నారు. ఈ పరిశ్రమలో పసుపుతో ఆయిల్? సైతం తీయనున్నారని ఆయన వివరించారు. ఇందూరు పసుపు బ్రాండ్ పేరుతో విదేశాలకు పసుపు ఉత్పత్తులను ఎగుమతి చేస్తామని ఆయన తెలిపారు. పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ఎమ్మెల్యేలు ధన్?పాల్? సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి , జాతీయ పసుపు బోర్డు సెక్రెటరీ భవాని, బొమ్మ జయశ్రీ, స్థల దాత హిమగిరిరావు, ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు, రైతులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పారదర్శకంగా వ్యవహరించాలి

**-బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో**

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అంది స్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పారదర్శకంగా వ్యవహరి ంచాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. సోమవారం రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి ఇందిరమ్మ గృహాల నిర్మాణ సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఉన్నత అధికారులకు ఇచ్చినటువంటి ఆదర్శంగా మేరకే ఇండ్ల నిర్మాణం యొక్క వివరాలను సేకరించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తిరస్కరించాలని, ఇండ్ల నిర్మాణంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసుకునే వారి యొక్క వివరాలను కూడా నమోదు చేసుకోవాలన్నారు. ఆయన వెంట మండల ఇన్చార్జ్ ఎంపీడీవో రఫీ హైమద్, విద్యాశాఖ అధికారి ఆంజనేయులు పంచాయతీ కార్యదర్శులు షేక్ సలాం, నవీన్, గ్రామ నాయకులు బాబన్న తదితరులు ఉన్నారు.





# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంత రావు పేట గ్రామంలో రెవెన్యూ సదస్సుకు విప్ లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మణ్ కుమార్ కోరారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా అధికారులు సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ భూ భారతి చట్టంపై రైతులు అవగాహన కల్పించారు. రైతుల రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్‌ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు పెండింగ్లో ఉన్న భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను ఈరోజు కాకుండా రేపు కూడా అధికారులకు అందించవచ్చని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ సదస్సులో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసిల్దార్ మజీద్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధులను వేధిస్తే చట్టపర చర్యలు...

## - ఎస్పీ ఆశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వయోవృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఆశోక్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆశోక్ కుమార్‌ను కలిసి ప్రతి సోమవారం కార్యాలయంలో ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరిస్తున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. అనంతరం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం 2007, రూల్స్ 2011లోని అంశాల గోడ స్టిక్కర్లను ఎస్పీ ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్‌ను సంరక్షణ చేయకుండా వేధింపులకు గురిచేసే వారిపై పోలీసు శాఖ పరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ సిటీజేన్స్ రక్షణకు మరింత ప్రాధాన్యత నిస్తామన్నారు. జిల్లాలో వయో వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న, ప్రజల అవగాహనకు వృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 అంశాల గోడ స్టిక్కర్లను అన్ని గ్రామ పంచాయితీల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ స్థలాల్లో అంటించి అవగాహనకు తోడ్పాటు అందిస్తున్న సీనియర్ సిటీజేన్స్ జిల్లా, డివిజన్, మండల ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్, కోశాధికారి వి.ప్రకాష్ రావు,ప్రతినిధులు దిండిగాల విఠల్, వెల్ముల ప్రభాకర్ రావు,గంగం జలజ తదితరులు పాల్గొన్నారు.

**- సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటా**

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటానని,వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన వయో వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన అంశాల గోడ పోస్టర్లను, కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ సేవలను గుర్తించి గత కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషాతో మాట్లాడి ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఉన్న శిథిలావస్థకు చేరిన ఒక గదిని మంజూరు చేయించి నిధులు మంజూరు చేయించానన్నారు.జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ కేసులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సత్వరం పరిష్కరిస్తున్న జగిత్యాల ఆర్డీవో మధుసూదన్‌ను ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితర సంఘ ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి, నాయకులు దిండిగాల విఠల్,వెల్ముల ప్రభాకర్ రావు, ఎం.డి.యాకూబ్,మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ,మాజీ కౌన్సిలర్లు పంబాల రాం కుమార్ క్యాదాసు నవీన్,కూసరి అనిల్ కుమార్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పుపై రైతులకు అవగాహన సదస్సు

**సూర్య మల్యాల**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం క్రింద సోమవారం మల్యాల మండలం రామన్నపేట, గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగాఈ శాస్త్రవేత్త డాక్టర్ ఈ రజినీకాంత్ మాట్లాడుతూనీటి యాజమాన్యం, పంటల మార్పిడి వల్ల లాభాలు చెట్ల పెంపకంతో పర్యావరణ కలిగే ఉపయోగాలు గురించి వివరించారుమృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ సాయినాథ్ మాట్లాడు అధిక నత్రజని రసాయన ఎరువులు వల్ల కలిగే దుష్ప్రభావము, వివిధ పంటలలో రసాయన ఎరువుల వినియోగం గూర్చి కొనుగోలు విత్తన, పురుగు మందులు, రసాయనిక ఎరువుల రసీదులను భద్రపరచడం గురించి రైతులకు వివరించారు. వివిధ పంటల యాజమాన్యం, ప్రభుత్వ పథకాలుకేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ లో గూర్చి వివరిస్తూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నందు నమోదు చేసుకోవాలని,కేంద్ర ప్రభుత్వం నుంచి అమలు పరిచే వ్యవసాయ పథకాలకు అందుకోవాలని అన్నారు లోహియా కంపెనీ ప్రతినిధి ఎన్ అనిల్ కుమార్ ఆయిల్ ఫామ్ పంట గురించి, ప్రభుత్వ రాయితీ గూర్చి వివరించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణంలో ఉసిరి చెట్టు నాటారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ ఏఈవోలు ఈ శ్రీనివాస్, ఎన్ కారుణ్య కుమార్, మంజుల, శ్రీనివాస్ రెడ్డి గడ్డం మల్లారెడ్డి, వెలమ లక్ష్మారెడ్డి, వోలీ మహ్మద్, N.సతీష్ రెడ్డి, కే తిరుపతిరెడ్డి, టి తిరుపతిరెడ్డి, రైతులు అలాగే వ్యవసాయ కళాశాల విద్యార్థులు, ఉదయ్, సాయి, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్

**- మెట్‌పల్లి డిపోలో మేనేజర్‌కు నోటీస్**

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మొగడంతో మెట్‌పల్లి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఈ నెల 7వ తేదీ మొదటి డ్యూటీ నుండి సమ్మె చేపడుతామని మేనేజర్ కు సమ్మె నోటీస్ అందజేసి, తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రచురించిన సమ్మె గొడప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టి.రాజన్న, మురలీధర్, వేణు గోపాల్, శేఖర్, జే ఆర్ రావు, అప్సర, అహ్మద్, రాజేశ్వరి, సంపత్, మహేష్, ఎబి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**- అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 60 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ షాధాబ్ హాఖీం, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేలో బాధితుల సమస్యల పరిష్కారం

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాధితుల సమస్యల పరిష్కారం జరుగుతుందని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్సై నరేష్ కుమార్

**- ఎస్పీ అశోక్ చేతుల మీదుగా ప్రధానం**

**సూర్య మల్యాల**



జగిత్యాల జిల్లా మల్యాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఏ నరేష్ కుమార్ జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో జరిగిన నేర సమీక్ష సమావేశంలో జిల్లాస్థాయిలోనే బెస్ట్ ఎస్సైగా అవార్డు అందుకున్నారు. జిల్లాలో నేరాల సంఘటనలపై క్షుణ్ణంగా కేసులను శోధించి ఎప్పటికప్పుడు పరిష్కరించుటలో ఎస్సై నరేష్ కుమార్ ముందు వరుసలో నిలిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాస్థాయి నేర సమీక్ష జరిగిన సమావేశంలో ఎస్పీ అశోక్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## - విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి - రైతులు సేంద్రీయ ఎరువులనే వాడాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రైతులను రాజులుగా చేయడమే ధ్యేయంగా పనిచేస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం కాల్వశ్రీరాంపూర్ మండలం ఊశన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తల బృందంచే పెద్దపల్లి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాయం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శాస్త్రవేత్తలతో కలిసి హాజరై రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రామారావు మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వంలో రైతును రాజు చేయడమే లక్ష్యంగా అన్నదాతలకు అవగాహన కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు చెప్పే అవగాహన అంశాలు విషయాలు తప్పకుండా పాటించాలని అలాగే తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చులు తగ్గించండి అనవసరం మేరకు రసాయాలను వినియోగించాలన్నారు. నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అలాగే రైతులు ఎడ్లను, ఆవులను,బర్రెలను సాదుకోవాలని వ్యవసాయ రంగాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని రైతుల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.అలాగే ఎలాంటి కటింగులు లేకుండా గతంలో మాదిరిగానే ధాన్యం కొనుగోలు చేస్తామని, కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేయడంలో పెద్దపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే గుర్తింపు పొందిందన్నారు. ప్రస్తుత పంట కాలానికి సాగునీటి సమస్య లేకుండా చూసామని, చివరి ఆయకట్టు వరకు సాగనీరు అందించడం జరిగిందని చెప్పారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్నవడ్లకు రూ. 1234 కోట్లు బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజకవర్గంలో రూ. 59.62కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నవడ్లు పండించి ఎక్కువ బోనస్ పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు దక్కిందన్నారు. ప్రస్తుత యాసంగిలో కూడా సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తామని పెద్దపల్లి పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా బోనస్ ఇస్తామన్నారు. సీఎం చొరవతో సీడ్ కంపెనీల యాజమాన్యాలు రైతులు చెప్పినట్లు నడుచుకునే స్థాయికి వచ్చారని, గతంలో కంటే క్వింటాల్ సీడ్ ధాన్యానికి రూ. 2వేల నుండి 5 వేలవరకు ఎక్కువ ధర సీడ్ యాజమాన్యాలు చెల్లిస్తున్నారని అన్నారు. సీడ్ సాగు చేసిన రైతుల పంటలు ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతింటే ఎకరాకు రూ. 20 వేలు నష్టపరిహారం చెల్లిస్తామని సీడ్ కంపెనీల యాజమాన్యాలు రైతులకు బాండ్ పేపర్లు రాసిచ్చారని, అది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సీడ్ పండించిన రైతుల ఒపి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2900 -3000 చెల్లిస్తున్నారు వివరించారు. 11ఏళ్ళ కాలం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, 10 ఏళ్ళ రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలకు తెరలేపారని ఆరోపించారు.నాలుగున్నర ఎకరాల వరకు ఎకరాకు రూ. 6 వేల చొప్పున రైతు భరోసా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డీఏవో ఆది రెడ్డి, ఏఓ నాగార్జున, వెటర్నరీ డాక్టర్ జి సురేష్, నాయకులు గోపగోని సారయ్య గౌడ్, రామిడి తిరుపతిరెడ్డి, గాజనవేన సదయ్య, ఈద సత్యనారాయణ రెడ్డి, బాలే సమ్మయ్య, కొనుకటి మల్లారెడ్డి, రావి సదానందం, పోశాల సదానందం గౌడ్, అటికం శంకర్ గౌడ్, ఎండి మునీర్, మాదాసి సతీష్, అరెల్లి రమేష్, పనాస మల్లయ్య, సొన్నాయి టెంకం శివరామకృష్ణ, ముస్కు శ్రీనివాస్, అధికారులు,శాస్త్రవేత్తలు,ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పట్టణంలో జరిగే పలు అభివృద్ధి పనుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంక టేష్ గుత్తేదారులకు సూచించారు. టియుఎఫ్ఐడిసి నిధులు ఐదు కోట్ల రూపాయలతో పట్టణంలోని వార్డులలో సిసి రోడ్లు, మురికి కాలు వలు, ప్రభుత్వ కార్యాలయ ప్రహరీ గోడల నిర్మాణాలతో పాటు పలు అభివృద్ధి పనులను సోమవారం కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ప్రజలు మంచినీటిని వృధా చేయకూడదని పొదుపుగా వాడు కోవాలనీ కోరారు. పలు వార్డులలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.వార్డులలో సమస్యలు ఉన్నట్లయితే మున్సిపల్ టోల్ ఫ్రీ నెంబర్ 6303127484 కాల్ చెసినట్ల యితే సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,వర్క్ ఇన్స్పెక్టర్లు అనిల్,వాణి, వార్డు ఆఫీసర్లు శ్రీనివాస్,అరవింద్,యశ్వంత్,సంజీవ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సాపూర్ గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డిపివో

**సూర్య ఎలిగేడు**



గ్రామంలో సంపూర్ణ పారిశుధ్యమును నెల కొల్పేందుకు దృష్టి సారిం చాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అధికారులను ఆదేశించారు. నర్సాపూర్ గ్రామా న్ని సోమవారం డిపిఓ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. గ్రామపం చాయతీ పరిధిలోని ఘన ద్రవ్య వ్యర్థ నిర్వహణ కేంద్రం పని తీరును పరి శీలించారు పొడి చెత్తతడి చెత్తపై ప్రత్యేక అవగాహనను పెంపొ ందింప చేయాలని కార్యదర్శి లలితను ఆదేశించారు. గ్రామంలో ఎక్కడ చెత్తాచెదారం పేరుకు పోరాదని, మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండ కుండా చూడాలన్నారు. రికార్డుల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాల సూచించారు. నర్సరీకి, రోడ్ల వెంట ఉన్న మొక్కలకు నీటి సదుపాయం కల్పించి ఎంజి ఎన్ఆర్ ఇజిఎస్ ద్వారా ఆదాయం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పంచాయతీ అధికారి కిరణ్, గ్రామీణ నీటి సరఫరా మిషన్ భగీరథ సహాయక ఇంజనీరు సంధ్య ఉన్నారు.

## ఈ.డి.సి సెంటర్ లో ఖాళీల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఈ. డి. సి సెంటర్ నందు పని చేసేందుకు ఈ నెల 10లోపు దరఖాస్తు చేసుకోవాలని డి.ఐ.సి జనరల్ మేనేజర్ ఏ. కీర్తి కాంత్ సోమవారం తెలిపారు.ప్రపంచ బ్యాంకు మద్దతుతో తెలంగాణ ప్రభుత్వం ర్యాంప్ కార్యక్రమం క్రింద జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ వద్ద ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ సెంటర్ (ఈ.డీ.సి) లను ఏర్పాటు చేస్తుందని, ఈ.డి.సి సెంటర్లు చిన్న సూక్ష్మ మధ్య తరహ పరిశ్రమల మార్కెట్ పెంపు, రుణాల సమీకరణ, అభివృద్ధి కి తోడ్పాటును అందిస్తాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసే ఈ.డి.సి కేంద్రాల వద్ద ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్‌లను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని దరఖాస్తులను ఆహ్వానిస్తుందని, గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ మేనేజ్మెంట్ లేదా ఇంజనీరింగ్ బ్యాక్ గ్రౌండ్ తో పూర్తి చేసుకున్న అభ్యర్థులు మే 10 లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరాల కోసం www.nimsme.gov.in అనే వెబ్ సైట్ లేదా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 231 లో గల జనరల్ మేనేజర్, డి.ఐ.సి కార్యాలయాన్ని సందర్శించాలని ఏ. కీర్తి కాంత్ పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ డి. వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికా రులను ఆదేశిం చారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన భోగి రాజు రహదారి కింద సర్వే నెంబర్ 36/3 లోని 30 గుంటల భూమి కోల్పోయానని తనకు 14 గుంటల డబ్బులు మాత్రమే వచ్చాయని మిగిలిన 16 గుంటల డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంథని రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం 16వ వార్డుకు చెందిన కనకయ్య సర్వే నెంబర్ 1459లో అర గుంట భూమి 1998లో కొనుగోలు చేశానని, తనకు ఆ భూమిని సాధా బైనామా చేసి తన పాస్ పుస్తకంలో చేర్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి ప్రియదర్శిని మృతికి నివాళులర్పించిన మంథని బార్ అసోసియేషన్

**సూర్య మంథని**



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రియదర్శిని మృతికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని కోర్టులో న్యాయవాదులు నివాళులర్పించి, మౌనం పాటించారు. అనంతరం కోర్టుల కార్యకలాపాలను నిలుపుదల చేశారు. స్వర్గీయ న్యాయమూర్తి ప్రియదర్శిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రిన్సిపల్ షెషన్సు జడ్జీగా పనిచేశారని ఈ సందర్భంగా వారి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పల్ జూనియర్ సివిల్ జడ్జీ నాగులారపు కీర్తి సింహ, బార్ అసోషియేషన్ అద్యక్షులు కెవిఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షులు రఘోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్ రెడ్డి, శశిభూషణ్ కాచే, న్యాయవాదులు, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళా టెక్నికల్ శిక్షణ సంస్థలో అర్హత పరీక్ష లేకుండా పాలిటెక్నిక్ డిప్లొమా ప్రవేశం కొరకు అనాథ, నిరుపేద బాలి కలు మే 20లోపు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు సోమవారం తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసినటువంటి తల్లిదండ్రులు కోల్పోయిన (అనాథ) బాలికలు, తల్లి గానీ, తండ్రిని కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాథ), నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, 3 సంవత్సరాల పాటు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు), మరణ ధృవీకరణ పత్రములు (అనాథ బాలికలకు మాత్రమే) బోనా ఫైడ్ స్టడీ సర్టిఫికేట్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణంలోని బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 20వ తేది లోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 90324 27241 నెంబర్ నందు సంప్రదించాలని తెలిపారు.

# సంక్షేమం , అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

## - రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**సూర్య ధర్మారం**

సంక్షేమం , అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం మంత్రి సీతక్క ధర్మారం మండలం తెనుగువాడ ధర్మారం నుంచి ఎండపల్లి క్రాస్ రొడ్డు వరకు 3 కోట్ల 20 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు ధర్మారం రావడం సంతోషంగా ఉందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లు లాగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలన కొనసాగిస్తున్నామని అన్నారు.ప్రజల సంక్షేమం మరవడం లేదని, అదే సమయంలో అభివృద్ధి విస్మరించడం లేదని, ఇదే పంథా కొనసాగిస్తూ పాలన జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలకు అత్యధికంగా నిధులు ఇవ్వాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్ , మహిళా సంక్షేమ శాఖ నుంచి నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా కులగన చేపట్టాలని రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను మొట్టమొదటిసారి అమలు చేసింది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. మన రాష్ట్రంలో చేసిన కులగలను ఆదర్శంగా తీసుకుని కేంద్రం కుల గణన ప్రకటించడం సంతోషకరమని అన్నారు. 30 సంవత్సరాలు పెండింగ్లో ఉన్న వర్గీకరణ సమస్యను కూడా పరిష్కరించామని అన్నారు. పేదలకు లబ్ధి చేకూర్చే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మార్కెట్లో సన్న బియ్యం కిలో 50 నుంచి 60 రూపాయలు ఉందని, ప్రజా ప్రభుత్వం పేదలకు ఉన్నత వర్గాలు తినే సన్నబియ్యాన్ని పూర్తి ఉచితంగా రేషన్ ద్వారా మనిషికి 6 కిలోలు పంపిణీ చేస్తుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు సన్న వడ్లకు బోనస్,20 వేల కోట్ల రుణ మాఫీ, వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన నిరుద్యోగ యువత ను గత పాలకులు విస్మరిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 60 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. పి. ఆర్.చక్రవర్తి పి.ఆర్.ఈ.ఈ.గిరీష్ బాబు , తహసిల్దార్ వకీల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏఈ పి.ఆర్.రాజశేఖర్, అనుదీప్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు తుపాకులు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలి

**-పదేళ్లలో తెలంగాణకు రూ.12 లక్షల కోట్లు**

**-తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేసింది కుల గణన కాదు.. సర్వే మాత్రమే...**

**-కేంద్ర ప్రభుత్వం చేపట్టే కుల గణన తోనే బీసీలకు న్యాయం**

**-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య-గోదావరిఖని:**

మావోయిస్టులు తుపాకులు పక్కనపెట్టి జన జీవన స్రవంతిలోకి రావాలని లేకుంటే అవే తుపాకులకు బలైపోతారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 300 కిలోమీటర్ల రహదారుల ప్రారంభోత్సవానికి హాజరై రామగుండంకు వచ్చారు. ఈ సందర్భంగా ఇక్కడి ఎన్టీపీసీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతోమంది నేతలను, అధికారులను పొట్టన పెట్టుకున్న మావోయిస్టులను సామాజిక కోణంలో చూడాలని అనడంలో అర్థం లేదని కొట్టి పారేశారు. జాతీయ జెండాను ఎగరవేయకుండా నల్ల జెండాలతో వారు నిరసన తెలిపినప్పుడే వారు దేశానికి ఏ విధంగా ఉపయోగపడతారు అనేది అర్థం చేసుకోవచ్చు అని, ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గామ్ లో అమాయకులను చంపిన ఉగ్రవాదులకు మావోయిస్టులకు తేడా ఏమీ ఉందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు మావోయిస్టులపై నిషేధం ఎత్తి వేయలేదని ప్రశ్నించారు. తుపాకులు వీడి వారు లొంగిపోవాల్సిందేనని సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో



కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణలోని 32 జిల్లాలలో రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించి, తెలంగాణలోని జిల్లాలన్నింటిని అనుసంధానం చేశారని చెప్పుకొచ్చారు. 60 ఏళ్ల తెలంగాణలో జరిగిన నేషనల్ హైవేల నిర్మాణం కంటే 10 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో నేషనల్ హై వేలు రెట్టింపయ్యాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు 2,500 జాతీయ రహదారుల నిర్మాణం జరిగితే.. 2014లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక 5,100 జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.25 లక్షల కోట్లు వెచ్చించడం జరిగిందని, త్వరలో రూ.6 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగనున్నట్లు ఆయన తెలిపారు. పదేళ్ల కాలంలో ప్రధాని మోడీ తెలంగాణకు రూ.12 లక్షల కోట్లు అభివృద్ధి, సంక్షేమానికి ఇవ్వడం జరిగిందని, నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ నాయకులు మోడీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వడం లేదంటూ ఆరోపణలు చేయడం పూర్తిగా అవాస్తవమని, మరి రూ.12 లక్షల కోట్లు ఎవరికి ఇచ్చారో తెలిపేందుకు తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇందుకు సిద్ధమని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీలో తో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను డైవర్ట్ చేసేందుకు కుల గణన సర్వే అంటూ కొత్త నాటకం మొదలుపెట్టిందని, తెలంగాణ రాష్ట్రంలో జరిగింది కేవలం కులగనన సర్వే మాత్రమేనని కుల గణన కాదు అనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్నది కుల గణన అని, తాము చేసే కుల గణనతో బీసీలకు న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకురాలు బల్మూరి వనిత అమరేందర్ రావు, రామగుండం నియోజకవర్గ బాధ్యులు కందుల సంధ్యారాణి, నాయకులు క్యాతం వెంకటరమణ, సోమరపు లావణ్య అరుణ్ కుమార్, మేరుగు హనుమంతు గౌడ్, మచ్చ విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఇష్టారీతిన ఇండ్ల నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా ఇండ్లు నిర్మిస్తూ కాలనీలో అందరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడటం, అధికారుల వరకు విషయం వెళ్తే వారిని ఏదోలా మచ్చిక చేసుకోవడం పరిపాటిగా మారింది. ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడంతో పరిసర గృహాల యజమానులు చేసేది ఏమిలేక ఇబ్బందులను ఎదుర్కోవడానికి సిద్ధపడుతున్నట్టు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు కళ్లు మూసుకున్నట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. గృహ యజమానులు కూడా శాశ్వతంగా నిర్మించుకునే ఇంటికి నిబంధనలు పాటించే కన్నా అధికారులను "ప్రసన్నం" చేసుకోవడం మేలు అని భావిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. జగిత్యాల పట్టణంలోని 45 వ వార్డు కమర్షియల్ వార్డు కాగా టవర్ ప్రాంతం ఈ వార్డు పరిధిలోకి వస్తుంది. స్వర్ణకారుల దుకాణాలు, పురాతన కూరగాయల మార్కెట్ ఈ వార్డు పరిధి లోనే ఉండగా ఈ ఏరియా నిత్యం వాహనాల రాకపోకలతో బిజీగా ఉంటుంది. అయితే ఈ వార్డులో టవర్ కు అత్యంత సమీపంలో ఓ గృహ యజమాని ఇటీవల తన పాత ఇంటిని కూల్చేసి ఆ స్థలంలో రెండంతస్థుల నూతన గృహాన్ని నిర్మించాడు. అయితే తన పాత ఇంటి హద్దును దాటి రోడ్డును ఆక్రమించి మరీ ఇంటి నిర్మాణం చేశాడు. ఈ నేపథ్యంలో ఆ సందులోకి అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా రాదని ఆ మార్గంలో నిత్యం వచ్చి పోయే ప్రజలు పెదవి విరుస్తున్నారు. సెట్ బ్యాక్ వదిలి నిర్మించుకోవాల్సిన ఆ గృహ యజమాని ఏమాత్రం సెట్ బ్యాక్ వదలకపోగా రోడ్డును ఆక్రమించి నిర్మించడం స్థానికంగా తీవ్ర విమర్శలకు తావిస్తుంది.ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పని చేసే వ్యక్తి పట్టణ శివారు కాలనీ అయిన 9 వ వార్డు వినాయకనగర్ లో ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మిస్తున్నాడు. అంతే కాకుండా స్థాయిని మించిన ఎత్తులో ఇంటి నిర్మాణం కొనసాగుతుంది. ఇలా నిర్మించడం వల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుందని చుట్టు పక్కల గృహాల యజమానులు ఆ గృహ యజమానికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా ససేమిరా అంటూ ఆ గృహ యజమాని మొండి వైఖరి అవలంబిస్తుండటంతో అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆ గృహ యజమాని అధికారులను "మేనేజ్" చేసి ఉండవచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ కాలనీ నుండి ఆ అక్రమ గృహ నిర్మాణంపై ఎన్ని ఫిర్యాదులు వెళ్లినా నిర్మాణం ఆపకపోవడం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకే తెలియాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉండగా రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న జగిత్యాల జిల్లా కేంద్రంలో నూతన గృహాల నిర్మాణాలు జోరుగా కొనసాగుతుండగా కొందరు యజమానులు నిబంధనలకు లోబడి నిర్మించుకుంటే ఎక్కువ మంది అక్రమ నిర్మాణాలు చేపడుతూ ఆయా కాలనీల్లో తోటి గృహాల యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే ఇంటి నిర్మాణాలు నిబంధనలకు లోబడి కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# చెల్పూర్ లో రబ్బి వేసవి శిక్షణ శిబిరం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రబ్బీ శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పిడి చిరుత శ్రీనివాస్, జిల్లా రబ్బీ అసోసియేషన్ కార్యదర్శి రంగు నిరంజన్ చారి, కోచ్ లు పాల్గొన్నారు. ఈ శిబిరం 5 మే 2025 నుండి 20 మే 2025 వరకు 15 రోజులు ఉదయం, సాయంత్రం నిర్వహించబడునని తెలిపారు. క్యాంపు నిర్వహించడం పట్ల గ్రామస్తులు, పుర ప్రముఖులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు అభినందించారు.

# కట్టుదిట్టంగా ప్రభుత్వ కార్యక్రమాల అమలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం పై సుల్తానాబాద్ మండలం మినహా అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ధరణి చట్టం, భూ భారతి చట్టం మధ్య వ్యత్యాసాలను స్పష్టంగా రైతులకు వివరించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లాలో మే ఐదు నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం క్రింద భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో జూన్ 2 వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.కోర్టు కేసుల సమస్యలు, కుటుంబ వివాదాల సమస్యలు మినహాయించి మిగిలిన అన్ని రకాల సమస్యలను భూ భారతి చట్టం వినియోగించి పరిష్కరిస్తామని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో సమగ్ర రికార్డు నిర్వహిస్తున్నామని, ఆర్ఎస్ఆర్, అసైన్మెంట్ సమస్యలు, సాధా బైనామా దరఖాస్తులు, పార్ – బీ సమస్యలు, ఇతర వివిధ రకాల భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద మన జిల్లాలో ఆన్ లైన్ %ఽ% ఆఫ్ లైన్ మొత్తం కలిపి సుమారు 47 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం కొంత మేర సబ్సిడీ, బ్యాంకు బ్యాంకు లింకేజీ కలిపి యువ వికాసం యూనిట్ గ్రౌండ్ చేయాల్సి ఉంటుందని, ఎన్.పి.ఏ ఉన్న దరఖాస్తుదారులు, సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న దరఖాస్తుదారులను, గత ఐదు సంవత్సరాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్ల నుంచి యూనిట్లు పొందిన దరఖాస్తులను ముందుగా మినహాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పట్టణ ప్రాంతాలలో అధికంగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గా దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తి చేస్తామని, రాష్ట్రం నుంచి జిల్లాకు యువ వికాసం నిధుల కేటాయింపు జరగగానే మండలాల వారీగా కేటాయింపులు చేసి అర్హుల తుది జాబితా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తయారు చేస్తామని అన్నారు. గత వాన కాలం ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. యాసంగి పంట సీజన్ లో పెద్దపెల్లి జిల్లాలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 334 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 13 వేల 573 రైతుల నుంచి 240 కోట్ల విలువ చేసే లక్షా 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రైతులకు 154 కోట్ల ధాన్యం డబ్బులు చెల్లించామని కలెక్టర్ తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## - పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క - 8. 20 కోట్ల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**సూర్య, పెగడపల్లి**

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. మండలంలోని కీచులాట పల్లె నుండి ధర్మారం మండలం మల్లాపూర్ వరకు 8.20 కోట్లతో నిర్మించే రోడ్డు, ఎల్లాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ పలు అభివృద్ధి పనులకు సోమవారం ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి (దలసరి అనసూయ) సీతక్క మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీసంక్షేమం పాటుపడే పార్టీయేనని,అధికారంలోకి రాగానే పేదలకు ఉపయోగపడే విధంగా రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకి ఉచిత బస్ సౌకర్యం,రైతులకు సన్న బియ్యం కి అయిదు వందల బోనస్,ఇందిరమ్మ ఇండ్ల,పేదలకు రేషన్ షాపు ద్వారా సన్న బియ్యం ఇస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.అవమానాలను తట్టుకుని గెలిచిన ఓడిన ప్రజల్లో ఉన్నందుకే నేడు విప్ హోదాలో లక్ష్మణ్ కుమార్ ఉన్నారని అన్నారు.గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి ముప్పై కోట్ల నిధులు మంజూరు చేశామని త్వరలోనే గిరిజన తండా లో రోడ్లకు నిధులు మంజూరు చేస్తానని అదే విధంగా ఎంపిడిఓ కార్యాలయాలకు నూతన భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.జనాభా ప్రాతిపదికన



నిధుల కేటాయింపు జరిగితేనే అభివృద్ధి జరుగుతుందని రాహుల్ గాంధీ పిలుపునిస్తే అందుకు అనుగుణంగా సీఎం రేవంత్ బిసి కుల గణన చేపట్టారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత గ్రామాలు మరింత అభివృద్ధి చేపడతానని మంత్రి సీతక్క అన్నారు.ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూనాలుగు సార్లు ఎన్నికల్లో ఓడిపోయినా నియోజకవర్గ ప్రజలు నన్ను నమ్మి ఎమ్మెల్యే గా గెలిపించారని ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోవడానికి నా శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. ఈ ప్రాంతం నుండి మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ గత ఐదేళ్లలో నేనే నేనే మంత్రి లా వ్యవహరిస్తూ అరచాకాలు సాగించాడు తప్ప తలాపున గోదారి ఉన్న ఇక్కడి ప్రాంత రైతులకు సాగు నీరు,ప్రజలకు తాగు నీరు విషయంలో నిర్లక్ష్యం వహించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి దూరం చేశారని అభివృద్ధికి దూరం అయిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**- పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తా.**

గత ప్రభుత్వ హాయంలో ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధికి దూరంగా ఉందని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంత్రి సీతక్క పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ సర్కార్ హామీలు అమలు చేస్తుందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ధర్మపురి నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయలతో రోడ్లు, జిపి బిల్డింగ్లకు శంకుస్థాపన చేయడం హర్షనీయమని అన్నారు. ధర్మపురికి నవోదయ స్కూల్ వస్తే ఇతర ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేశారని అయితే విప్ లక్ష్మణ్ కుమార్ ఈ విషయంలో ఢిల్లీకి వచ్చి కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోరామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాకూర్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,డి ఆర్ డి ఓ రఘువరన్,డి దబ్లూ ఓ నరేష్, అడిషనల్ కలెక్టర్ గౌతం రెడ్డి,ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి,తహశీల్దార్ రవీందర్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కటారి చంద్ర శేఖర్ రావు, మాజీ జెడ్పిటిసి కాసుగంటి రాజేందర్రావు, మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఓరుగల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన సుడా చైర్మన్ జన్మదిన వేడుకలు

## - అన్నదానం,పండ్ల పంపిణీ,కేకులు కట్ చేసి సంబరాలు - జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య, కరీంనగర్**



సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా పండుగ వాతావరణంలో జరుపుకున్నారు నాయకులు కార్యకర్తలు అభిమానులు.సు డా కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నరేందర్ రెడ్డితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పలు డివిజన్లలో గ్రామాలలో కేకులు కట్ చేసి,పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.. నగరంలో సుడా ఛైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా డివిజన్లలో కేక్లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. తెలంగాణ చౌరస్తా, మార్కెట్ రోడ్ వెంకటేశ్వర టెంపుల్ వద్ద కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. హౌజింగ్ బోర్డ్ కాలనీ అనాథ ఆశ్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ ఇంఛార్జి వాడె వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుడా ఛైర్మన్ కోమటిరెడ్డికి పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సుడా కార్యాయంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నరేందర్ రెడ్డితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

పలు డివిజన్లలో గ్రామాలలో కేకులు కట్ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరీంనగర్లో సుడా ఛైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని తెలంగాణ చౌరస్తాలో జిల్లా మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ తాజొద్దీన్ , కీర్తి కుమార్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ, నాయకులు అబ్దుల్ భారీ, తదితర నేతలు నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నగరంలోని మార్కెట్ రోడ్ శ్రీ వెంకటేశ్వర టెంపుల్ వద్ద సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పేదలకు అన్నదానం చేశారు.కాంగ్రెస్ నాయకులు వివేక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ అధికార ప్రతినిధి సర్దార్ ధన్నా సింగ్, కొరివి అరుణ్ కుమార్, మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు. నగరంలోని హౌజింగ్ బోర్డు కాలనీ వీర బ్రహ్మేంద్ర అనాథ ఆశ్రమంలో సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘణంగా జరిగాయి. నగరంలోని కరీముల్లాషా దర్గలో మైనార్టీ నాయకులు ప్రార్థన చేశారు.సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని దర్గాలో చాదర్ కప్పి ప్రార్థనలు చేశారు. ఇందులో మసూమ్ ఖాన్ , శహెన్న , షబానా మహమ్మద్, ఇమామ్, నదిమ్ , హనీఫ్, జాఫర్ పాల్గొన్నారు. నగరంలోని 17వ డివిజన్ విద్యనగర్లో కొండగట్టు ఉత్సవ కమిటీ మెంబర్ వారాల నర్సింగం ఆధ్వర్యం లో కేక్ కట్



చేశారు,ఈ కారక్రమంలో వాకర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, 24వ డివిజన్ అంబేద్కర్ నగర్, శివాజీ నగర్లో కాంగ్రెస్ నాయకులు కుర్ర పోచయ్య, జీడీ రమేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు,కాగా.. మాతా, శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు నాయకులు,తంగెళ్ల కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు, ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్లో వెన్నం రజితారెడ్డి ఆధ్వర్యంలో, 22వ డివిజన్ సుభాష నగర్ ముల్కల కవిత ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. డివిజన్లలో నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం లో మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ తాజద్దిన్,జీడీ రమేష్,చెర్ల పద్మ,గుండటి శ్రీనివాస్ రెడ్డి,మూల జైపాల్, లేకయ్, అనిల్ కుమార్,ఊరడి లత,షైనషా, మాసూమ్ ఖాన్, ఖమృద్దీన్,మేరాజ్,అశ్రఫ్,భారీ, బషీర్,ఖలీల్, జాఫర్,రాజ్ కుమార్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన పిఎస్ఐ సాయికృష్ణ

**సూర్య, వీణవంక**




వీణవంక పోలీస్ స్టేషన్ సాయికృష్ణ (పిఎస్ఐ) ఆధ్వర్యంలో సోమవారం గ్రామీణ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తాజా సాంకేతిక పరిజ్ఞానంతో పెరుగుతున్న సైబర్ మోసాల గురించి వివరిస్తూ, వాటి నుండి ఎలా జాగ్రత్తపడాలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అజ్ఞాత లింకులు, ఫోన్ కాల్స్, ఓటిపి అడిగే వారు, బ్యాంక్ ఖాతాల వివరాలు తెలుసుకునే ప్రయత్నాలు, ఇవన్నీ సైబర్ మోసాలకు కారణం కావచ్చు అని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే, సైబర్ నేరం జరిగితే వెంటనే పోలీసులను సంప్రదించాలని, 1930 లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.

## చల్లూరులో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో వీణవంక పిఎస్ఐ సాయికృష్ణ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు, మద్యం సేవించి వాహనం నడపడం పై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు, మైనర్లు వాహనం నడపడం, సెల్ఫోన్ ఉపయోగించి డ్రైవింగ్ చేయడం వంటి వాటి ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

## ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

**సూర్య, వీణవంక**



మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయిందాల అంజన్న డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా అమాయకపు గిరిజనులను చంపుతున్నారని ఆరోపించారు. మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదని మాట్లాడుతున్న బండి సంజయ్ వ్యాఖ్యలు హాస్యస్పదంగా ఉన్నాయని, ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. మావోయి స్టులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించా రని, కర్రెగుట్టల నుండి పోలీసు బలగాలను వెనక్కి రప్పించి శాంతి చర్చలు జరపాలని కోరారు.

## అనర్హులకు కేటాయిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారి బంధు మిత్రులకు ఇస్తున్నారని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ... మండల స్థాయి అధికారులు మొత్తం వారి తొత్తులుగా వ్యవహరిస్తూ పారదర్శకత లేకుండా లబ్ధిదారులు కాకుండా ఆ యొక్క పార్టీ కార్యకర్తలకు, వారి అనుచరులకు ఎంపిక చేసి రేషన్ కార్డు, మీ ఇంటి పన్ను ఇవ్వాలని కార్యదర్శి తీసుకుం టున్నారని ఎద్దేవా చేశారు. ఇలా కాకుండా ప్రతి గ్రామంలో గ్రామానికి ఒక ప్రత్యేక అధికారులు, గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులను పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలని అన్నారు. ఇప్పటి వరకు గ్రామాలలో సెలెక్ట్ చేసిన వారిని మరొకసారి సర్వే చేసి వారి స్థితిగతులను చూసి ఏమిలేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోటం శ్రీనివాస్, సంతోష్, కొండల్ రెడ్డి, కుమార్, అశోక్, రాకేష్ పాల్గొన్నారు.

## అంధకారంలో గ్రామాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని మామిడాలపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో గత 10 రోజుల నుండి వీధి లైట్లు వెలగక పోవడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపిన గాని పట్టించుకోని పాపాన పోలేదని వాపోయారు. ఈ వేసవికాలంలో రాత్రి పొలం పనులకు వెళ్లేందుకు లైట్లు లేక చాలా ఇబ్బందికి గురవుతున్నామని, ఏ క్షణాన ఏం జరుగుతుందోనని తెలియని పరిస్థితి నెలకొందని గొల్లపల్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల నుంచి సంబంధిత అధికారులకు తెలిపిన స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# వ్యాయామానికి సాటి లేనిది 'ఈత'

## - పట్టణాల్లో స్విమ్మింగ్ పూల్స్ ... - పల్లెటూర్లలో వ్యవసాయ బావులు... -వేసవి తాపం తీర్చడానికి...

**సూర్య, సెంటినరీ కాలనీ**
డాక్టర్ సార్ నడుము నొప్పి ... కాళ్ళ నొప్పులు ఉన్నాయంటే ఈత కొట్టండి అని సలహా ఇస్తారు. వెనుకటికి వ్యవసాయ బావులలో ఈత కొట్టే వారు. ప్రతి గ్రామంలో వ్యవసాయదారునికి ఈత తప్పని సరిగ్గా వచ్చేది. ఈత (స్విమ్మింగ్) అనేది జీవనశైలిలో భాగంగా మారింది. నాడు వ్యవసాయ బావులలో నేర్చుకుని ఈత, నేడు స్విమ్మింగ్ పూల్ లలో స్విమ్మింగ్ గా మారింది. ఏది ఏమైనా ఈత (స్విమ్మింగ్) అనేది జీవితం లో ఒక మంచి భాగంగా పేర్కొనవచ్చు.

**- వేసవి కాలం బావులలో ఈత...**
వేసవి కాలం ప్రారంభమైంది. సెలవులు ఏర్పడడంతో గ్రామాలలోకి చిన్నారులు, యువకులు చేరిపోయారు. వ్యవసాయం పూర్తి అయ్యింది. వేసవి తాపం పెరిగింది. దీంతో గ్రామాలలో ఈత కొడుతు న్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వ్యవసాయ బావులలో ఈత కొడుతూ ఎంజాయ్ చేస్తున్నారు.



**- పట్టణాల్లో...స్విమ్మింగ్ పూల్ లు:-**
పట్టణాల్లో స్విమ్మింగ్ పూల్ ల ప్రాముఖ్యత పెరిగింది. సింగరేణి ప్రాంతం లోని గోదావరిఖని, 8 వ కాలనీ, సెంటినరీ కాలనీ, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి, కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి ఏరియా లో, ఇతర పట్టణాల్లో స్విమ్మింగ్ పూల్.లు ఉన్నాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి వీటిని నిర్మించారు. యువత, మహిళలు, చిన్నారులు ప్రతి రోజూ స్విమ్మింగ్ పూల్ లలో స్విమ్మింగ్ నేర్చుకుంటున్నారు.

**స్విమ్మింగ్ పూల్‌లను వినియోగించుకోండి**



**- డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు**
సింగరేణి సంస్థ అన్ని ఏరియాల కాలనీలలో స్విమ్మింగ్ పూల్స్ నిర్మించింది. సకల సౌకర్యాలతో ఏర్పాటు చేశాం. వీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి. ఆరోగ్యంగా ఉండాలంటే స్విమ్మింగ్ చేయండి.

**ఈత .....శాపం కాకూడదు**



**- తహసీల్దార్ : పి. సుమన్**
గ్రామాలలో ఈత మనకు ఒక శాపం కాకూడదు. వ్యవసాయ బావులలో ఈత కొట్టేటప్పుడు జాగ్రత్తలు తీసుకోండి. మీరు బావులలో ఈత కొట్టేటప్పుడు మీ మిత్రులను దగ్గర ఒడ్డు మీద ఉండమని చెప్పండి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణాలు కోల్పోతారు. మీ కుటుంబం రోడ్డున పడుతుంది.

# ఇలా అయితే రోగాలు రావా..!

## - పేరుకుపోయిన చెత్త.- మురికి కూపంలా కాలనిలు.

## - దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న కాలని వాసులు.. - పట్టింపు లేని అధికారులు

**సూర్య, గంభీరావుపేట**
మండల కేంద్రంలోని గాయత్రి పంక్షన్ హాల్ వెళ్లే రోడ్డు వెంబడి, నర్మాలకు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి చెత్త చెదారం పేరుకు పోయింది. పేరుకు పోయిన చెత్తతో దుర్గంధం వెదజల్లుతోందని పరిసరాల ప్రజలు వాపోతు న్నారు.. కుక్కలు కోతులు పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు సమస్యను వివరించినప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే రోగాలు ప్రబలే అవకాశం ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు దృష్టి సారించి పేరుకుపోయిన చెత్తను తొలగింపు నకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# మౌలిక సదుపాయాల గ్రౌండింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెటర్నరీ ఉప కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఇదివరకే మంజూరైన మౌలిక సదుపాయాల పనులకు సంబంధించి గ్రౌండింగ్ వర్క్ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో అన్ని శాఖల హెచ్.ఓ.డిలు, ఎంపీడీవోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రహరీ, టాయిలెట్స్, కిచెన్ షెడ్ వంటి మౌలిక అవసరాల నిర్మాణానికి పనులు మంజూరు చేశామని తెలిపారు. ఇంకా కొన్ని అభివృద్ధి పనులకు ఇప్పటికీ గ్రౌండింగ్ వర్క్ పూర్తి కాలేదని అన్నారు. సంబంధిత శాఖల హెచ్ ఓ డి లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవతో ఎంపీడీవో, ఆర్డీవోల సమన్వయంతో ఈ నెల 31లోగా గ్రౌండింగ్ వర్క్ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాస యోజన దరఖాస్తుల విచారణ ప్రక్రియ ముగిసిన వెంటనే దరఖాస్తుదారుల వివరాలు బ్యాంకులకు పంపించాలని సూచించారు. అర్హత ఉన్న లబ్ధిదారుల వివరాలను గుర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సంబంధించి విచారణ అధికారులు పకడ్బందీగా విచారించాలని అన్నారు. అనర్హులకు మంజూరైనట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ నుండి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు, గ్రామపంచాయతీ భవనాలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చామని తెలిపారు. స్థల కేటాయింపు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా వ్యవస్థ పై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మతులు చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను ఇదివరకే గుర్తించామని, ఆ భవనాల్లోకి అంగన్వాడీ కేంద్రాలను, ఆరోగ్య ఉప కేంద్రాలను తరలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిఆర్డీఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ.. కోటి 7లక్షలు

**సూర్య, మల్యాల**
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో సోమవారం39రోజులకు గాను హుండీ లెక్కింపు చేపట్టారు నగదు రూ. 1 కోటి 7లక్షల 67వేల 134 మిశ్రమ వెండి బంగారం తిరిగి బ్యాగులో వేసి సీలు వేసి హుండీలో భద్రపరిచారు విదేశీ కరెన్సీ నోట్లు 134 భక్తులు సమర్పించుకున్నారని ఆలయ ఈవో టి శ్రీకాంత్ రావు తెలిపారు ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ సునీల్ కుమార్ చంద్రశేఖర్ హరి హరినాథ్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

## - జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 32 మంది అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలిగేలా గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# హత్యా ప్రయత్నం కేసులో నేరస్తుడి అరెస్టు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని సిక్వాడిలో గత నెల 18న జరిగిన హత్యా ప్రయత్నం కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. సిక్వాడిలోని అమ్మ మెస్‌లో వంట పని చేస్తున్న అన్నమనేని మంజులను ఆమె భర్త అన్నమనేని కొమురయ్య హత్య చేయాలని ప్రయత్నించాడు. హోటల్‌లోని పొయ్యిపై ఉన్న వేడి కూరను మంజుల మీద పోయడంతో ఆమె ముఖం, ఛాతి మరియు వీపు భాగాల్లో తీవ్రంగా కాలిన గాయాలయ్యాయి.హోటల్ యజమాని విజయ్ వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా మంజులను ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై గుడిపెల్లి రాజన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో భాగంగా నిందితుడు అన్నమనేని కొమురయ్యను పోలీసులు ఈరోజు అరెస్టు చేశారు. అనంతరం అతడిని గౌరవ న్యాయస్థానంలో హాజరుపరిచి జైలుకు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కొమురయ్యకు మొదటి నుండి తన భార్యపై అనుమానం ఉండేది. అంతేకాకుండా, భార్య మంజుల గతంలో మహిళా పోలీస్ స్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు చేసింది. దీని కారణంగా కొమురయ్య తన భార్యపై కక్ష పెంచుకుని ఆమెను చంపాలని ప్రయత్నించాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు ఈ కేసుపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.